క్లుప్తంగా

జెడ్పీ చైర్‌పర్సన్‌కు ఆహ్వానం



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న జెడ్పీటీసీ వీరప్రసాద్, చైర్మన్ విద్యాసాగర్

అర్వపల్లి : ఫిబ్రవరి 1నుంచి జరిగే అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సూర్యాపేటలో గురువారం జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగందర్‌రావుకు జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, స్థానిక దేవస్థానం చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉత్సవాలకు హాజరవుతానని చైర్‌పర్సన్ తెలియజేసినట్లు చెప్పారు.

జోడో యాత్రకు మద్దతుగా ర్యాలీ



తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రను పురస్కరించుకొని బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా టెలికాం అడ్వయిజరీ మెంబర్, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఇటికాల చిరంజీవి మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తేవడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, వేల్పుల రమేష్, ఈదుల రమేష్, వార్డు కౌన్సిలర్ భాస్కర్, జమ్మిలాల్, కృష్ణమూర్తి, అంజయ్య, జోజి, సృజన్, వంశీ, షకీల్‌పాష పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకలపై ప్రచారం

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్రంలో ఈ నెల 28న అత్యంత వైభవంగా నిర్వహించే రథ సప్తమి వేడుకలను విజయవంతం చేయాలని అర్వపల్లితోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం క్షేత్ర నిర్వాహకులు కరపత్రాలు పంచుతూ మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



తుంగతుర్తిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు అండగా ఉంటుందని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో బండరామారం గ్రామానికి చెందిన రమేష్‌కు రూ.32,000, తూర్పుగూడెం గ్రామానికి చెందిన ఎల్లయ్యకు రూ.60,000, మల్లయ్యకు రూ.60,000, వెంపటి గ్రామానికి చెందిన రమణకు రూ.32,000, వెలుగుపల్లి గ్రామానికి చెందిన మురళీకి రూ.60,000, రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండాకు చెందిన గోవింద్‌కు రూ.22,000 చొప్పున మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు గుండగాని రాములు, పరమేష్, యాదగిరి, వెంకటేశ్వర్లు, రమేష్, రాములు, రవికుమార్, వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి

పెన్‌పహాడ్ : పొట్లపహాడ్ గ్రామానికి చెందిన బందు సైదులు ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, రామినేని కృష్ణయ్య, బిట్టు నాగేశ్వర్‌రావు, నాగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఊరేగింపు

కోదాడ : పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా నిర్మించిన లింగమంతుల దేవాలయంలో ప్రతిష్ఠించనున్న దేవతామూర్తుల విగ్రహాలకు గురువారం భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటారు. – సాక్షి నెట్‌వర్క్



కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



కలెక్టరేట్‌లో వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు



దురాజ్‌పల్లి : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు



తిరుమలగిరిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు



తుంగతుర్తి సివిల్‌కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి సురేష్



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



తిరుమలగిరిలో జెండావిష్కరణలో పాల్గొన్న మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి



సూర్యాపేట టౌన్ : బహుమతులతో పాలిటెక్నిక్ విద్యార్థినులు



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో..



దురాజ్‌పల్లి : సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..



సూర్యాపేట : కిరాణా మర్చంట్స్ కార్యాలయంలో..



మద్దిరాల : తహసీల్దార్ కార్యాలయంలో..



భానుపురి : జిల్లా గ్రంథాలయంలో..



చివ్వెంలలోని పీఏసీఎస్ కార్యాలయంలో..



నాగారం తహసీల్దార్ కార్యాలయంలో..



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూర్(ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో..



దురాజ్‌పల్లి : కేవీపీఎస్ ఆధ్వర్యంలో..



భానుపురి : పబ్లిక్ క్లబ్‌లో..



అర్వపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయంలో..

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

మద్దిరాల : ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. గురువారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చిపాల వెంకన్న, పాక అమృతమల్లు, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, వల్లపు అవిలయ్య, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మామునూరి ఉపేందర్ గౌడ్, కసనబోయిన లింగయ్య, నలమాస ఉపేందర్, మైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



కోటపహాడ్‌లో అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని కోటపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు గురువారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ చిన్నారులకు పలకలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, ఉపేంద్రమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, సత్తిరెడ్డి, రాంబాబు, సురేష్ పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ



గొడుగులు పంపిణీచేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : స్థానిక తెలంగాణ చౌరస్తాలో చిరు వ్యాపారులకు తిరుమలగిరి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గొడుగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రన్ గౌడ్, కార్యదర్శి ఐతే శ్రీనివాస్, కోశాధికారి సురేష్ కుమార్, సుధాకర్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, నాగానంద్, లక్ష్మయ్య, కృష్ణమాచారి, పద్మారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహం ఆవిష్కరణ



తుంగతుర్తి : వెలుగుపల్లిలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఈగ దయాకర్ గుప్తా

తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మన జన్మభూమి వెలుగుపల్లి ట్రస్ట్, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని ట్రస్ట్ కన్వీనర్, పూర్వ విద్యార్థి ఈగ దయాకర్‌గుప్తా గురువారం ఆవిష్కరించారు. అనంతరం క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం కోసం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాజోజు వాణిశ్రీకాంత్‌రాజ్‌లు రూ.25వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంఈఓ బోయిని లింగయ్య, సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ కవిత, ఉపసర్పంచ్ పరమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



నూతనకల్ : వాటర్‌క్యాన్‌లను పంపిణీ చేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీకాంత్

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ క్యాన్‌లు, గ్లాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడారు. విద్యార్థులకు డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు అందించడం కోసం ఎల్‌ఈడీ టీవీ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్ రెడ్డి, పిట్టల కళమ్మ, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాల బహూకరణ

నాగారం : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మాచిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోదాటి లక్ష్మీనర్సింహారావు చిన్ననాటి మిత్రుడైన ప్రవాస భారతీయుడు బొమ్మడి కృష్ణ సహకారంతో బుధవారం పాఠశాలకు రూ.40,000 విలువ గల 575 గ్రంథాలయ పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మినీ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పస్తాల గ్రామంలో నాతి బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి రూ.7500తో 10మంది జాతీయ నాయకుల చిత్రపటాలను సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మకు అందజేశారు. అలాగే నాగారం జెడ్పీహెచ్‌ఎస్‌కు ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల 90 మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, నాతి బ్రదర్స్ నాతి ఆంజనేయులు, అంజయ్య, సోమయ్య, సైదులు, నాగరాజు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

చివ్వెంల : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్ అన్నారు. బి.చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్ బోయిళ్ల కృష్ణ, హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నాగారం : మాచిరెడ్డిపల్లిలో పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్, హెచ్‌ఎం



చివ్వెంల : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

సర్కార్ స్కూళ్లకు ‘సోలార్’ వెలుగులు

- నాగారం సబ్ డివిజన్‌లో 4 పాఠశాలల ఎంపిక
- త్వరలో ప్రారంభం కానున్న పనులు
- తగ్గనున్న విద్యుత్ బిల్లుల భారం

అర్వపల్లి : ప్రభుత్వ బడులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ దిశగా కార్యాచరణ అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ స్కూళ్లలో సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని శాశ్వతంగా లేకుండా చేయాలని నిర్ణయించింది. అందుకుగాను విడతల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌర యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. టీఎస్ రెడ్‌కోతో కలిసి ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేయనుంది. పాఠశాలల ఎంపిక, టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. టీఎస్‌ఎస్‌పీడీసీఎల్‌కు ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది. త్వరలోనే వీటిని ఎంపికైన పాఠశాలలో ఏర్పాటు చేయనున్నారు.

ఒక్కో పాఠశాలలో రూ.98వేల వరకు ఖర్చు..

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్, తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లు, తిరుమలగిరి మండలంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాఠశాలలో 2 కిలో వాట్ సౌర పలకలు, బ్యాటరీలు ఏర్పాటు చేయడానికిగాను రూ.98వేల వరకు ఖర్చు కానుంది. ఇవి ఏర్పాటైతే పాఠశాలలకు ప్రతినెలా వచ్చే వేల రూపాయల విద్యుత్ బిల్లులు తప్పనున్నాయి. ముఖ్యంగా పాఠశాలల్లో కరెంట్ కోత సమస్య తీరనుంది.



సౌర యూనిట్ ఏర్పాటు కానున్న అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్

సోలార్ యూనిట్ల ఏర్పాటు సంతోషకరం



మా పాఠశాలలో 500 మంది విద్యార్థుల వరకు విద్యనభ్యసిస్తున్నారు. దీంతో కరెంట్ వాడకం ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తుంది. సోలార్ ఏర్పాటు చేస్తే ఈ ఇబ్బంది తీరనుంది. మా పాఠశాలలో సోలార్ యూనిట్ ఏర్పాటు చేస్తుండటం సంతోషకరం.

– జెల్లా ప్రసాద్, హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, అర్వపల్లి

టెండర్ ప్రక్రియ పూర్తి



సోలార్ యూనిట్లు మండలంలోని అర్వపల్లి, తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లకు మంజూరయ్యాయి. త్వరలో వీటి ఏర్పాటు పనులు ప్రారంభంకానున్నాయి. పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది.

– వి. శ్రీకాంత్, డిస్కం ఏఈఈ

నూతన కార్యవర్గం ఎన్నిక

చిలుకూరు : చిలుకూరు మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రెస్‌క్లబ్ గౌరవ సభ్యుడు దొడ్డా సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సిద్దెల శ్రీను, ఉపాధ్యక్షుడిగా కాంపాంటి గురువయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్‌రావుతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

మద్దిరాల : ఆర్టీసీ ప్రయాణం ప్రజలకు సురక్షితమని ఆర్టీసీ ప్రచార కన్వీనర్ సీహెచ్.సంపత్‌కుమార్ అన్నారు. ఆర్టీసీ ప్రయాణంపై గురువారం మద్దిరాల మండల కేంద్రంలో ప్రజలకు కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కళాజాతా బృందం రాఘవులు, సుధాకర్, అబ్దుల్, గని, రమేష్, గోపన్న, సురేందర్, పెంటోజీ, వేల్పుల, స్వామి, వేణుగోపాల్, కర్ల, శ్రీను, వెంకటేష్, రమణరావు, శ్రీహరి, సూర్యాపేట డిపో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కళాజాతా నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బంది